అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శుక్రవారం 14 జులై 2023

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ సురేష్

నవతెలంగాణ-రామారెడ్డి

రామారెడ్డి పోలీస్ స్టేషన్‌ను గురువారం కామారెడ్డి డి.ఎస్ సురేష్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. క్రైమ్ వివరాలపై ఆరా తీశారు. రాత్రి పెట్రోలింగ్, అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. రికార్డుల నమోదుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి, శాంతిభద్రతలను అదుపులో ఉంచాలని ఎస్ఐకి సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై అనిల్, ఏఎస్ఐ రవీందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎస్పీ

ఆఫీసా.. చెరువా

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట వర్షపు నీరు నిలవడంతో కార్యాలయంలోకి వెళ్లి వచ్చే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎంపీటీసీ మనోహర్ మండిపడ్డారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిలబడి ప్రశ్నించారు. నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలని కోరారు.


ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిలిచిన నీరు

దాశరథి జయంతి ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- ఏర్పాట్లను పరిశీలించిన సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ


ఏర్పాట్లపై మాట్లాడుతున్న మామిడి హరికృష్ణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్య జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 22న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా జైలులో దాశరథి జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నగర మేయర్ నీతూ కిరణ్, అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా తదితరులతో కలిసి రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ఏర్పాట్లను పరిశీలించారు. దాశరథిని రాజకీయ ఖైదు చేసిన ఖిల్లా జైలును సందర్శించి, జయంతి ఉత్సవాల వేదిక, ఇతర ఏర్పాట్లపై స్థానిక అధికారులతో సంచాలకులు హరికృష్ణ చర్చించారు. అందరినీ ఆకర్షించేవిధంగా జయంతి ఉత్సవాలను అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. దాశరథి, ఆళ్వారు స్వామి తదితరుల సాహిత్యం ప్రతిబింబించేలా ఫ్లెక్సీలు, విద్యుద్దీపాలు, రంగులతో ప్రాంగణమంతా ఆకట్టుకునేలా అందంగా అలంకరించాలన్నారు. దాశరథిని జైలులో నిర్బంధించిన ఆనాటి పరిస్థితులు గుర్తు చేసేవిధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఖిల్లా ప్రవేశ ద్వారం నుండి జైలు పైభాగం వరకు అన్ని ప్రాంతాలను అందంగా ముస్తాబు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా కళాకారుల ర్యాలీ కొనసాగనున్న గోల్ హనుమాన్ చౌరస్తా నుండి పెద్ద బజార్, వాటర్ ట్యాంక్, గురుద్వార్, గాజులపేట్ మీదుగా ఖిల్లా వరకు గల రహదారిని పరిశీలించారు. మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తదితరులు హాజరుకానున్న దృష్ట్యా ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పక్కాగా ఏర్పాట్లు చేయాలన్నారు. సంచాలకులు హరికృష్ణ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రవి, ఇంచార్జ్ జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సింహాచలం, నార్త్ తహసీల్దార్ సుదర్శన్, మున్సిపల్ ఏఈ ఇనాయత్, భారత జాగృతి సంస్థ రాష్ట్ర కార్యదర్శి నవీనాచారి, జిల్లా ప్రతినిధులు అవంతిరావు, నరాల సుధాకర్ తదితరులు ఉన్నారు.



అర్హత ఉన్నా అందని పట్టా


కలెక్టర్‌కు వినతి

- డీబీ తండాలో 370 దరఖాస్తులకు 62 మందికి పోడు పట్టాలు వచ్చినట్టు లిస్ట్
- అధికారుల చుట్టూ తిరుగుతున్న గిరిజనులు
- డబ్బులు తీసుకొని అనర్హులకు ఇస్తున్నారని ఆరోపణలు
- కలెక్టర్‌కు ఫిర్యాదుతో నిలిచిన పట్టాల పంపిణీ
- జీపీ కార్యాలయానికి తాళం వేసి నిరసన


జీపీ కార్యాలయానికి తాళం వేసి నిరసన

నవతెలంగాణ-ధర్పల్లి

పోడు పట్టాల పంపిణీల్లో అవకతవకలు, అక్రమాలు జరుగుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అర్హులను కాదని.. బడా బాబులకు, ఇతరులకు పట్టాలు అందుతున్నాయని పలువురు గిరిజనులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఏండ్లుగా పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న తమకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు అందజేస్తుందని సంబురపడ్డామని, తీరా చూస్తే తమకు పట్టాలు అందడం లేదని వాపోతున్నారు. డబ్బులు ఇస్తే అనర్హులకు సైతం పట్టాలు అందజేస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి అర్హులందరికీ పట్టాలు అందజేయాలని గిరిజనులు కోరుతున్నారు.

అనేక సంవత్సరాలనుండి పోడు భూములను సాగుచేస్తున్న గిరిజనులకు యేండ్ల తరబడి అనేక ఉద్యమాల అనంతరం కేసీఆర్ ప్రభుత్వం గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలిచ్చేందుకు పూనుకోవడంతో గిరిజనులు సంబురపడ్డారు. అయితే పలువురి అధికారుల తీరుతో వారికి పట్టాలు అందకుండా పోతున్నాయి. పోడు పట్టాల పంపిణీలో ఎలాంటి అవినీతి జరగకుండా పారదర్శకంగా చేపట్టేందుకు కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో రెవెన్యూ, ఫారెస్ట్, వ్యవసాయ అధికారులతోపాటు స్థానిక గ్రామా సర్పంచ్, ఇతర గ్రామా పెద్దలతో కూడిన కమిటీ ఆయాగ్రామాల్లోని అర్హులైన లబ్ధిదారుల నుంచి పోడు భూముల్లో సాగుచేస్తున్న రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

అందులో కొందరు భూముల్లో కబ్జాకు లేనివారు కొందరైతే 10 నుండి పదిహేను ఎకరాలు ఇప్పటికే వారు సాగుచేస్తున్న భూమి ఉన్నవారు కొందరున్న, మరికొం దరైతే ట్రాక్ట ర్లు, హార్వెస్టర్లు, కార్లు ఉన్న బడా బాబులకు పట్టాలు అందించే విధంగా కొందరు అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందించినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ధర్పల్లి మండలంలోని మండలంలోని డిబి తండాలో పోడు భూముల కోసం 370 మంది దరఖాస్తులు చేసుకున్నారు. సర్వే సైతం పూర్తయింది. అయితే కేవలం 62 మంది పేర్లతో మాత్రమే లిస్ట్ రావడంతో గిరిజనులు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 15 రోజుల క్రితమే తండాల్లోని లబ్దిదారులందరూ ఏకమై మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని జరుగుతున్నా తతంగాన్ని తహసీల్దార్‌కు సమాచారం అందించారు. వెంటనే రెండు లారీల్లో జిల్లా కేంద్రానికి చేరుకొని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు దృష్టికి తీసుకెళ్లి తమ గోడును వెల్లబోసుకున్నారు. లబ్దిదారుల నివేదిక పూర్తిగా తప్పుల తడకగా ఉందని, పట్టాల పంపిణీ నిలిపివేయాలని వేడుకున్నారు. దీంతో పట్టాల పంపిణీని నిలిపివేశారు.

జీపీ కార్యాలయానికి తాళం

ఇది జరిగి 15 నుండి 20 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు అధికారులనుండి తమకు ఎలాంటి సమాచారంలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందులోభాగంగానే గురువారం తండాల్లోని లబ్దిదారులు తమకు పోడు పట్టాలు అందించాలని నిరసన వ్యక్తం చేస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేశారు. అధికారుల అత్యాశతో తమ దక్కాల్సిన భూములు అవకతలకు గురి అయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, ఉన్నతాధికారులు, ప్రభుత్వం తమ గోడు పట్టించుకోని నిరుపేదలైన తమకు ఆదుకోవాలని కోరుతున్నారు. జానెడు జాగాలేని తమకు కాకుండా కాసులిచ్చిన వారికీ పట్టాలు అనే చందనంగా మార్చిన అధికారులపై చర్యలు తీసుకొని మరోమారు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులకు పోడు పట్టాలు అందజేయాలని కోరుతున్నారు.



రెవెన్యూలో ఏం జరిగిందో..?: ఫారెస్ట్ అధికారులు

ఈ విషయమై ఫారెస్ట్ అధికారులను నవతెలంగాణ వివరణ కోరగా.. తమది ఎలాంటి తప్పు లేదని, దానికంటూ ఓ ప్రత్యేక కమిటీ ఉందని తెలిపారు. దరఖాస్తులు అందిన వాటికి మేము గ్రామస్థుల, కమిటీతో కలిసి సర్వే చేపట్టి ఆ వివరాలను ఉన్నతాధికారులకు నివేదించాము. పట్టాలు ఇచ్చేది రెవెన్యూ అధికారాలే కాబట్టి అక్కడ ఎం జరిగిందో ఏమో.. మాకెలాంటి సంబంధం లేదని వివరణ ఇచ్చారు.

కమిటీ నివేదిక ప్రకారమే.. : రెవెన్యూ

ఇదే విషయమై రెవెన్యూ అధికారులకు వివరణ కోరగా అంత కమిటీ వారు, వ్యవసాయ అధికారులు, లబ్ధిదారులు అందరి సమక్షంలో జరిగిన విచారణ ఆధారంగా నివేదికలు పంపామని తెలిపారు. అవకతవకలు జరిగాయని వారు అంటున్నారు. ఏమైతదో చూడాలి అంటూ సెలవు తీసుకున్నారు.

బౌన్సర్లతో వామపక్ష విద్యార్థి సంఘాలపై దాడి హేయనీయం


దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

- ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యా సంస్థల బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపునివ్వగా.. నిరసనల్లో భాగంగా ఖమ్మంలోని ఢిల్లీ పబ్లిక్ హై స్కూల్ యాజమాన్యం బౌన్సర్లతో విద్యార్థి సంఘాల నాయకులపై దాడి చేయించడం హేయమైన చర్య అని, స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ఢిల్లీ పబ్లిక్ హై స్కూల్లో శాంతియుతంగా బందు చేయాలని అడిగితే ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు నాయకులపై భౌతిక దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. స్కూల్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అదే విధంగా ఢిల్లీ పబ్లిక్ యాజమాన్యం విద్యార్థి సంఘాల నాయకులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అకారణంగా అరెస్టులు పిరికి పందా చర్య అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు జి సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరుణ్, బివిఎం రాష్ట్ర కార్యదర్శి విటల్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆల్తాఫ్, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు సరిచేంద్, జిల్లా కోశాధికారి శ్రీకాంత్, జిల్లా నాయకులు సచిన్, బాలాజీ, బి వై ఎం జిల్లా అధ్యక్షులు బుల్లెట్ తదితర నాయకులు పాల్గొన్నారు.

కాళేశ్వరం పనుల్లో అపశృతి

- 21వ ప్యాకేజీ పనుల్లో పంప్‌హౌస్‌లో కూలీ మృతి

నవతెలంగాణ-మోపాల్




మోపాల్ మండలం మంచిప్ప గ్రామంలో కాళేశ్వరంలో భాగంగా చేపడుతున్న ప్యాకేజీ 21వ పనుల్లో అపశృతి చోటు చేసుకుంది. పంప్‌హౌస్‌లో పడి కూలీ మృతి చెందాడు. మంగళవారం ఈ ఘటన చోటుచేసుకోగా.. ఆలస్యంగా గురువారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన అర్జున్(23) 21వ ప్యాకేజీ పనులలో భాగంగా సబ్ స్టేషన్‌లో కూలిగా పనిచేస్తున్నాడు. సుమారు 70 ఫీట్ల లోతు గల పంప్ హౌస్ టన్నెల్‌లో పడి మృతి చెందినట్లు సైట్ ఇంజనీర్ ఉప్పల్‌వాయి రామకృష్ణ ఫిర్యాదు మేరకే కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ జి మహేశ్ తెలిపారు.

ఘటన పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్ట్ లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియకుండా ప్రాణాలతో సంబంధం లేకుండా ప్రాజెక్టు పనులే ధ్యేయంగా కనీస రక్షణ చర్యలు చేపట్టడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కనీసం ప్రాజెక్టు నిర్వాహకులు దాన్ని బయటకు పొక్కకుండా ఏక్కడ గ్రామస్తులకు తెలియజేస్తే ప్రాజెక్టు పనులను అడ్డుకుంటామోనని జాగ్రత్త వహించారని, కానీ ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండటంతో వెలుగుజూసినట్టు గ్రామస్తులు తెలిపారు. తమ కుటుంబ సభ్యుల ప్రాణాలు కూడా అలాగే పోతే ఊరుకుంటారా అని ప్రశ్నిస్తున్నారు. స్థానికుడు కానందున ఇలా చేస్తున్నారని, పొట్టకూటి కోసం వస్తున్న కూలీల పరిస్థితి ఎంతో అధ్వానంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి పనులను, రక్షణ చర్యలు పర్యవేక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

మద్నూర్‌లో ఆందోళన

నవతెలంగాణ-మద్నూర్



మద్నూర్ మండల కేంద్రంలో బారడి పోచమ్మ ఆలయం పవిత్రతను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన నిందితులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. నిందితుడిని గుట్టుచప్పుడు కాకుండా అరెస్టు చేశారని తెలవడంతో గురువారం మద్నూర్ బంద్ చేపట్టి పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఎస్సై కృష్ణారెడ్డి సముదాయించే యత్నం చేయగా.. వారు వినిపించుకోకపోవడంతో బిచ్కుంద సీఐ వచ్చి గ్రామస్తులకు నచ్చజెప్పారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

అడుగు పెట్టలేం.. బండి నడపలేం

- మాధవ్‌నగర్ రైల్వే బ్రిడ్జి వద్ద పనులతో రోడ్డంతా బురదమయం
- జారిపడుతున్న ఆలయ సందర్శకులు, వాహనదారులు

నవతెలంగాణ-మోపాల్


పూర్తిగా బురదమయంగా మారిన రోడ్డు


మరో వైపు సైతం..

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి కుత వేటు దూరంలో ఉన్న మాధవనగర్ రైల్వే గేటు వద్ద బ్రిడ్జి పనులు కొనసాగుతున్న విషయం విధితమే. అయితే వర్షాలు కురవడంతో ఆ రోడ్డంతా బురదమయంగా మారింది. పనులు జరుగుతున్న ప్రదేశమంతా బురదమయంగా మారడంతో ద్విచక్రవాహనదారులు జారిపడుతున్నారు. ఇతర వాహనాలు వెళ్లేందుకు వీలు లేకుండా మారింది. దీంతో పాటు సాయిబాబా ఆలయానికి వచ్చే సందర్శకులు జారిపడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. బురదమయంగా మారిన చోట మొరం వేసి చదును చేసి ఇక్కట్లు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

15 నుంచి బీసీ, కులవృత్తులకు లక్ష సహాయం పంపిణీ

- ప్రతినెలా.. చివరి లబ్దిదారుడికి అందే వరకూ కొనసాగింపు
- కలెక్టర్‌లతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

జులై 15 నుంచి బీసీ కుల వృత్తులకు ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బీసీ కుల వృత్తులు, చేతి వృత్తులకు ఆర్థిక సహాయం పథకం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల వృత్తులు చేతివృత్తులు చేసుకునే వారికి ప్రోత్సాహం అందిస్తే ఎదుగుతారనే ఉద్దేశంతో లక్ష రూపాయలు గ్రాంట్ అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని, ఈ పథకాన్ని జూన్ 9వ తారీఖున సీఎం కేసీఆర్ లాంచనంగా ప్రారంభించారని మంత్రి పేర్కొన్నారు.

దరఖాస్తులు స్వీకరించిన వాటిల్లో నుంచి అర్హులైన ప్రతి లబ్దిదారుడికి సహాయం అందే వరకు ఈ పథకం కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. జూలై మాసంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 300 మందికి జూలై 15 నుంచి లక్ష రూపాయలు చెక్కుల పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. కొందరికే అందుతాయనే వార్తలు ప్రచారంలో ఉన్నాయని, ఇవి ఏ మాత్రం వాస్తవం కాదని, వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తెలిపారు. బీసి కులవృత్తుల ఆర్థిక సహాయం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందని, చివరి లబ్దిదారుడికి సహాయం అందే వరకు ప్రతి నెలా చెక్కుల పంపిణీ ఉంటుందని మంత్రి తెలిపారు. జులై 15 నుంచి బీసీ కుల వృత్తులకు, చేతి వృత్తుల చెక్కుల పంపిణీ కార్యక్రమం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే సమక్షంలో ప్రారంభించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ సహాయం అందుకున్న లబ్దిదారుల వారికి నచ్చిన చోట అవసరమైన పరికరాలు కొనుగోలు చేసి కులవృత్తి చేసుకోవచ్చుని, నెల రోజుల లోపు అధికారులు సదరు లబ్దిదారుని యూనిట్ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని మంత్రి తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. బీసీలబ్దిదారులు ఎంపిక శుక్రవారం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని చెప్పారు. దశలవారీగా అర్హత గల వారందరికీ ఆర్థిక సాయం అందుతుందని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా బీసి అభివృద్ధి అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో బీజేపీకి షాక్

- కాంగ్రెస్‌లో భారీ చేరికలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి


కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నాయకులు

ఎల్లారెడ్డి నియోజక వర్గంలో బీజేపీ పార్టీకి షాక్ తగిలింది. పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు బీజేపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వడ్డెపల్లి సుభాశ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎల్లారెడ్డి మండలానికి చెందిన వడ్ల జీవన్ కుమార్, బిజెపి అసెంబ్లీ ఐటీ సెల్ కో కన్వీనర్ బిచ్కుంద సోమయ్య, బిజెపి యూత్ జనరల్ సెక్రటరీ ఎల్లారెడ్డి మండల్ నీల రవి, బిజెపి ఐటి సెల్ కన్వీనర్ ఎల్లారెడ్డి మండల్ పిట్లం బాలరాజ్, వార్డ్ మెంబర్ మొగులన్ ఖేడ్, మహేశ్వరం రవి బీజేవైఎం మండల వైస్ ప్రెసిడెంట్ ఎల్లారెడ్డి, దుంపల రాజు బిజెపి యూత్ లీడర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఎల్లారెడ్డి నియోజకవర్గంలో వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై చేరినట్టు తెలిపారు.

15న టీయూ బంద్ : ఎస్ఎఫ్ఐ పిలుపు

నవతెలంగాణ-డిచ్‌పల్లి


మాట్లాడుతున్న శ్రీశైలం

ఈ నెల 15న తెలంగాణ యూనివర్సిటీ బంద్‌కు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ యూనివర్సిటీ కమిటీ పిలుపు ఇచ్చారు. బంద్‌కు యూనివర్సిటీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం తెలంగాణ యూనివర్సిటీలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) యూనివర్సిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానంతరం యూనివర్సిటీ కార్యదర్శి కె. శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీలో అనేక సమస్యలు ఉన్నాయని ప్రధానంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో లోపాలు ఉన్నాయన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవని, యూనివర్సిటీ ప్రాంతంలో ఉన్నటువంటి హెల్త్ సెంటర్ లో ఒక డాక్టర్ కూడా లేని పరిస్థితి ఉందని, అత్యవసర సమయంలో విద్యార్థులకు ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే పట్టించుకునే నాథుడు లేడని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో ఉన్న సమస్యలను పరిష్కరించని యెడల దశలవారీగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపాధ్యక్షులు సాయి ప్రసాద్, వెంకటేష్, సహాయ కార్యదర్శి సంధ్యారెడ్డి, కమిటీ సభ్యులు నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్ 2
శుక్రవారం 14 జులై 2023

బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మంత్రి

నవతెలంగాణ-భీంగల్



మండలంలోని బాబానగర్ గ్రామానికి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాణిక్యాల శ్రీనివాస్ కుటుంబాన్ని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. శ్రీనివాస్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మంత్రి గురువారం బాబానగర్‌లోని తన స్వగృహంలో కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. మంత్రి వెంట సర్పంచ్ రాములు, బీఆర్ఎస్ నాయకులు కన్నె సురేందర్, మండల నాయకులు ఉన్నారు.

సప్లిమెంటరీ విద్యార్థులకు నో అడ్మిషన్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

అడ్వాన్స్ సప్లమెంటరీ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రయివేటు కాలేజీల్లో అడ్మిషన్లు దొరకడం లేదు. కళాశాలలో సీట్లున్నప్పటికీ ఓ ప్రైవేట్ కళాశాల యాజమాన్యం అడ్మిషన్ ఇవ్వలేకపోతోంది. ఆ కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించి, ఫస్ట్ గ్రేడ్‌లో పాస్ అయిన విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్లు ఇస్తుందని, అడ్వాన్స్ సప్లమెంటరీలో పాసైన విద్యార్థులకు అడ్మిషన్ లేవని తిరిగి పంపుతున్నట్టు సమాచారం. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడ్మిషన్ ఇవ్వకపోతే విద్యార్థికి ఒక సంవత్సర కాలం పాటు సమయం వృథా అవుతుందని, దీనిపైన సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని, అడ్మిషన్లు పొందే విధంగా చూడాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను సీజ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ నాయకులు
- స్కూల్ యాజమాన్యం దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్/భీంగల్



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో బౌన్సర్‌తో వామపక్ష విద్యార్థి సంఘాలపై దాడి చేయడం హేయమైన చర్య అని, స్కూల్ యాజమాన్యం కేసులు పెట్టి సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంతో పాటు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో ఢిల్లీ పబ్లిక్ హైస్కూల్ (ఖమ్మం), రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ఢిల్లీ పబ్లిక్ హై స్కూల్లో శాంతియుతంగా బందు చేయాలని అడిగితే ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు నాయకులపై భౌతిక దాడులు చేయడాన్ని నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అదే విధంగా ఢిల్లీ పబ్లిక్ యాజమాన్యం విద్యార్థి సంఘాల నాయకులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అకారణంగా అరెస్టులు చేయడం పిరికి పంద చర్య అని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విఘ్నేష్, అనిల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి గణేష్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జ్వాలా, ఏఐఎస్బి రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ రెడ్డి, ఏఐఎఫ్‌డీఎస్ జాతీయ కన్వీనర్ రాజశేఖర్, ఏఐపీఎస్యు రాష్ట్ర కార్యదర్శి కిరణ్, విద్యార్థి సంఘం జిల్లా నాయకులు మహేష్, అషుర్, సుచిత్ర, గోపాల్, అసిఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

భీంగల్: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో ఇచ్చిన బంద్‌ను పాటించకుండ అక్కడికి వెళ్లిన విద్యార్థి నాయకులపై దాడి చేసిన ఖమ్మంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ గుర్తుంపును రద్దు చేయాలని పీడీఎస్‌యూ మండల కన్వీనర్ నరసింహ కోరారు. మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోవడంతో ఎక్కడికక్కడే సమస్యలు తిష్టవేశాయని వాటిని పరిష్కరించాలని కోరుతు చేపట్టిన బంద్ పాటించకుండ అక్కడి వెళ్లిన విద్యార్థి నాయకులపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. తక్షణమే గుర్తింపు రద్దు చేయాలని కోరారు. సమావేశంలో కృష్ణ, ఆకాష్, విష్ణు, అజయ్ తదితరులున్నారు.

ఒకేషనల్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని కంజరలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ కోర్సులు ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రధానోపాధ్యాయురాలు జి మాధవి లత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణులైన ఎస్సీ ఎస్టీ బీసీ బాలికలు మాత్రమే అప్లై చేసుకోవడానికి అర్హులని, వారి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. కళాశాలకు వచ్చే సమయంలో వారి వర్జినల్ సర్టిఫికెట్స్ కూడా తీసుకొని రావాలని సూచించారు

బోధన్ ఆర్టీసీ డీఎం స్వామి బదిలి

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ స్వామి గురువారం బదిలీ అయ్యారు. ఆయన బదిలీ అయిన హైదరాబాద్ హెడ్ ఆఫీస్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో నిజామాబాద్ రెండవ డిపోలోని అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ బోధన్ డిపో మేనేజర్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు.

18 నుండి జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లా ప్రజా పరిషత్ నిజామాబాద్ కార్యాలయంలో ఈనెల 18 నుండి 20 వరకు స్థాయి సంఘం సమావేశాలు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిజామాబాద్‌లో నిర్వహించనున్నట్టు జెడ్పి సీఈవో గోవింద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటిరోజు గ్రామీణ అభివృద్ధి, మధ్యాహ్నం వ్యవసాయం, 19 న ఉదయం విద్య, వైద్యం, మధ్యాహ్నం మహిళా, శిశు సంక్షేమం, 20 న సాంఘిక సంక్షేమం, పనులు, ఆర్థిక ప్రణాళిక, మధ్యాహ్నం ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. గౌరవ సభ్యులు, సంబంధిత అధికారులు హాజరు కావాలని కోరారు.

మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్‌గా అంకు సంధ్య



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్‌గా అంకు సంధ్యను మాజీ మంత్రి టీపీసీసీ కోశాధికారి సుదర్శన్ రెడ్డి నియమించారు. గురువారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ ఆమోదించాలని కోరారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌గా పాషా మొహినుద్దీన్, పట్టణ కార్యనిర్వాక ప్రెసిడెంట్‌గా అబ్బగొని గంగాధర్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఏ విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర యూత్ కార్యదర్శిగా రవీందర్ రెడ్డి, మండల్ కార్యనిర్వాక ప్రెసిడెంట్‌గా నరేందర్ రెడ్డి, అంకు దాము, మాజీ కౌన్సిలర్ హనుమంతరావు, బ్లాక్ ప్రెసిడెంట్ నవీన్, యూత్ పట్టణ ప్రెసిడెంట్‌గా తలారే నవీన్‌ను ఎన్నుకున్నట్టు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహిపాల్ రెడ్డి, అంత రెడ్డి రాజా రెడ్డి, ఇనాయత్ అలీ, కలీం, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు



బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న జీపీ సిబ్బంది

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్‌లో సర్పంచ్ సక్కారం అశోక్ ఆధ్వర్యంలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ జ్వరం, దోమల వల్ల వచ్చే వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టారు. గ్రామంలోని అన్ని వాటర్ ట్యాంక్‌ల వద్ద గ్రామ పంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు వద్ధి చెందడం వల్ల మలేరియా, డెంగ్యూ వ్యాధులు వచ్చేందుకు ఆస్కారం ఎక్కువగా ఉంటుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఆరుబయట వాడకుండా పక్కన పెట్టిన వస్తువుల్లో నీరు నిలవకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మీరు నిల్వ ఉండడం వల్ల ఈగలు, దోమలు వద్ధి చెంది ప్రజలు అనారోగ్యాల బారిన పడతారన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కస్తూరి విక్రమ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు పోషన్న, శ్యామ్, సాగర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకే కల్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తారా?

- తహసీల్దార్‌ను నిలదీసిన కాంగ్రెస్ నాయకుడు

నవతెలంగాణ-సిరికొండ



తహసీల్దార్‌ను నిలదీస్తున్న బాధితుడు

బీఆర్ఎస్ కార్యకర్తలు కుటుంబాలకే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేస్తారా అని బిజెపి, కాంగ్రెస్, బిఎస్‌పి పార్టీల కుటుంబాలకు సంబంధించిన ఆడపిల్లల పెళ్లికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వరా.. అని గురువారం తాసిల్దార్ గఫార్ మియాను ప్రశ్నించారు. మండలంలోని పందిమడుగు గ్రామానికి చెందిన మాలావత్ చందర్‌నాయక్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని, తన కుమార్తె వివాహమై నాలుగు నెలలు గడుస్తోందరని అన్నారు. మూడు నెలల నుండి కల్యాణ లక్ష్మి చెక్కు తహసీల్దార్ కార్యాల యంలో నిలిపివేశారని, పలుమార్లు జిల్లా పాలనాధి కారి కార్యాలయానికి వెళ్లానని, పాలనాధికారి సిసి తసిల్దార్‌కు చరవాణిలో కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేయాలని తెలిపినప్పటికీ రూరల్ ఎమ్మెల్యే చెక్కును నిలిపివేయమన్నారని తహసీల్దార్ తప్పించుకోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేయబడవని తెల్ల కాగితం పైన రాసి ఇవ్వాలని తహసీల్దార్‌ను డిమాండ్ చేశారు. దీంతో ఎమ్మెల్యేను సంప్రదించి రెండు రోజులలో చెక్కును అందజేస్తారని హామీనిచ్చారని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాకారం రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ్ రెడ్డి, నర్సారెడ్డి., గాదరి నర్సారెడ్డి, ఎర్రన్న, నర్సింగ్ రావు, సంతోష్, ముత్తెన్న, మల్లేష్, జాఫర్ పాల్గొన్నారు.

పాఠశాలకు నూతన భవనం నిర్మించాలి

నవతెలంగాణ-కోటగిరి



పాఠశాలను పరిశీలిస్తున్న నాయకులు

మండల కేంద్రంలోని రచ్చగల్లీలో గల మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను గురువారం సీపీఎం పార్టీ నాయకులు సందర్శించారు. శిథిలావస్థకు చేరిన గదులను, పాఠశాల చుట్టూ ఉన్న చెట్లు పొదలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ... తెలుగు, ఇంగ్లీష్ ,ఉర్దూ మీడియంలకు కలిపి, 84 మంది విద్యార్థులకు గాను మూడు గదులలో విద్యాబోధన ఎలా బోధిస్తారని ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నించారు. పాఠశాల భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరి పెచ్చులుడుతున్నాయని, వర్షం పడితే షార్ట్ సర్క్యూట్ వచ్చే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం, సంబంధిత అధికారులు చెలగాటం ఆడటం మానుకోవాలని హెచ్చరించారు. పాఠశాలకు నూతన భవనాలు, మరుగుదొడ్లు, మూత్రశాలలు వెంటనే నిర్మించాలని లేకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి, పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కోటగిరి పార్టీ మండల కార్యదర్శి మహమ్మద్ ఖాన్, నాయకులు శోభన్, నాగనాథ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

మెగా హెల్త్‌క్యాంప్‌ను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-బోధన్‌టౌన్



మాట్లాడుతున్న ఆయేషా ఫాతిమా

బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రి లో ఈ నెల 19న అయేషా ఫాతిమా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే సతీమణి ఆయేషా ఫాతిమ తెలిపారు. అన్ని రోగాలకు సంబంధించిన వైద్యులు వస్తున్నారని, ఈ అవకాశాన్ని బోధన్ నియోజకవర్గ ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. కార్యక్రమంలో బోధన్ ఎంపీపీ బుద్దె. సావిత్రి రాజేశ్వర్, జడ్పీటీసీ లక్ష్మి గిర్దవర్ గంగారెడ్డి, ఎన్ డి సీసీ బి డైరెక్టర్ శరత్,ఏ ఎం సీ చైర్మన్ వి ఆర్ దేశాయి, వైస్ చైర్మన్ సాలూర షకీల్, వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి నర్సయ్య, సిర్ప సుదర్శన్, మాజీ మున్సిపల్ చైర్మన్ సునీతా దేశాయి, ఎంపీటీసీ కండెల సవిత, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు గణేష్ పటేల్,, ప్రధాన కార్యదర్శి మజర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రెంజల్: నిరుపేదలకు తమ ట్రస్టు ద్వారా వైద్య సేవలను అందించనున్నట్లు బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ సతీమణి అయేషా ఫాతిమా స్పష్టం చేశారు. మండలంలోని దూపల్లి గ్రామంలో స్థానిక మహిళా ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఈనెల 19న బోధన్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పేదలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులను అందజేయడమే కాకుండా అవసం మైన వారికి హైదరాబాద్‌లో వైద్యం అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శేషుగారి భూమా రెడ్డి, సర్పంచులు శనిగరం సాయిరెడ్డి, ఎమ్మెస్ రమేష్ కుమార్, పార్థ వాణి సాయిరెడ్డి, ఉప సర్పంచ్ కంచె సాయిలు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

16వ రోజుకు రైతుల రిలే నిరాహార దీక్షలు



దీక్షలో కూర్చున్న రైతులు

నవతెలంగాణ-రెంజల్

పంట పొలాలకు వెళ్లే రోడ్ల మరమ్మత్తులు చేయించాలని కోరుతూ రైతులు 15 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. 90 శాతం రైతుల పంట పొలాలు బందెల రోడ్డు, మాచాపురం రోడ్డు, గంగమ్మ తల్లి రోడ్డు, దూపల్లి ఎక్స్ రోడ్లే రైతులకు అత్యంత అవసరమని అన్నారు. ఆ రోడ్ల మరమ్మతులను ప్రభుత్వం వెంటనే స్పందించి పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు కటికల శ్రీనివాస్, చందూర్ నర్సయ్య, దేశ్ పెట్ పోశెట్టి, చుక్క రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఆయేషా ఫాతిమా

నవతెలంగాణ - బోధన్

సాలూర మండల కేంద్రానికి చెందిన మొండూరు వీరయ్య బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో బీఆర్ఎస్ పార్టీ తరఫున రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇన్సూరెన్స్ చెక్ మంజూరు చేశారు . గురువారం జాడి జమాల్ పూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బుద్దె సావిత్రి, ఎమ్మెల్యే షకీల్ అమేర్ సతీమణి ఆయేషా ఫాతిమా, జెడ్పిటిసి లక్ష్మి, ఏఎంసీ చైర్మెన్ వీఆర్ దేశాయి మతుని భార్య మొండూరు శివరాణికి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్యకర్తలకు కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, ఎన్డిసీసీ బి డైరెక్టర్ జి.శరత్, ఏఎంసీ వైస్ చైర్మన్ సాలూర షకీల్, సాలూర మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సయ్య, బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్, మాజీ మున్సిపల్ చైర్మన్ సునీత దేశాయి, యూత్ అధ్యక్షులు గణేష్ పటేల్, జెనరల్ సెక్రటరీ మజర్ అలీ, సాలూర ఎంపీటీసీ కండెల.సవిత, బోధన్, సాలూర మండల సర్పంచులు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫుట్బాల్‌లో విజయ్ స్కూల్‌కు మొదటిస్థానం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



ట్రోఫీ అందుకున్న విద్యార్థులు

ఫుట్ బాల్‌లో విజయ్‌హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలవడంతో స్కూల్ కరస్పాండెంట్ వి. ప్రభదేవి ప్రశంసించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ 9వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా ఫుట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో విజయ్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని విజయం సాధించడం అభినందించాల్సిన విషయం అని అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఈనెల 8 నుంచి 11 వరకు నిజామాబాద్ ఫుట్బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టోర్నమెంట్లో విజయ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారన్నారు. సి.హెచ్ హరిణి యాదవ్ (7వ తరగతి), సి.హెచ్. జాహ్నవి, వి.అక్షిత, మధుశ్రీ (8వ తరగతి), ఎస్.అక్షయారెడ్డి (9వ తరగతి) విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారని తెలిపారు. టౌర్నమెంట్లో సి.హెచ్. జాహ్నవి అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి ప్రత్యర్థులపై పదమూడు గోల్స్ చేసి 'ఫాస్టెస్ట్ ప్లేయర్' గా నిలిచి క్యాష్ అవార్డును సొంతం చేసుకున్నారు అని అన్నారు. గెలుపొందిన విద్యార్థులను, పీఈటీని స్కూల్ యాజమాన్యం అభినందించారు.

పుస్తకాల పంపిణీ



పుస్తకాలు అందజేస్తున్న యువత

నవతెలంగాణ -నవీపేట్

మండలంలోని నాలేశ్వర్ గ్రామంలో వివేకానంద యువ విభాగ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివేకానంద గ్రంథాలయంలో విద్యార్థులకు నోట్ బుక్కులు, స్టడీ మెటీరియల్ లను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ సరీన్, సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాన్లు హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగా వివేకానంద యువ విభాగ్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సహకరించి ప్రోత్సహించడం పట్ల ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఉపాధ్యాయులు చారి ఎనిమిది సంవత్సరాలుగా విద్యార్థులకు సేవ చేయడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో శేఖర్, రఘు, ఆర్మూర్ శ్రీనివాస్, సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి ఫైల్స్‌పై సంతకాలు

నవ తెలంగాణ-వేల్పూర్



సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఫైల్స్ పై వేల్పూర్ లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సంతకాలు చేశారు. ప్రజల సమస్యలు విని వారి విజ్ఞప్తులు స్వీకరించారు. మంత్రి ఆప్యాయతకు "సల్ల గుండాలే అయ్య మీరు" అంటూ వద్దులు, మహిళలు ఆశీర్వదించారు.

ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలి

- ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



లైసెన్సును అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్రతీ ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ ల్యైసెన్స్ మేళా మూడో రోజు గురువారం కూడా జోరుగా సాగింది. ఈ సందర్భంగా మేళాను సందర్శించిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి పెద్ద ఎత్తున వచ్చిన వారిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ ల కోసం ఇప్పటి వరకూ 5వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమానికి కనిపిస్తున్న స్పందన చూసి దరఖాస్తుల స్వీకరణ గడువును 15కాకుండా 16 వరకు పెంచుతున్నట్లు ప్రకటించారు. పూర్తి అవగాహనతో వాహనాలు నడపడం మన బాధ్యత అన్నారు. అప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇవ్వాలన్నది తమ సంకల్పమని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.ఆర్మూర్ నియోజకవర్గంలో అందరికీ ఉచితంగా డ్రైవింగ్ ల్యైసెన్స్ అందజేస్తున్నామన్నారు. ముందు లెర్నింగ్ లైసెన్స్ ఆతరువాత పర్మినెంట్ ల్యైసెన్స్ అందజేస్తారని, ఇక్కడ స్లాట్ బుక్ చేసుకున్న అనంతరం రవాణా శాఖ కార్యాలయంలో ఫొటో దిగి, సంతకం చేసి మళ్ళీ మన క్యాంపు కార్యాలయంలో ఆయా లెర్నింగ్ లైసెన్స్ (ఎల్ఎల్ఆర్) పత్రం పొందాలని ఆయన కోరారు. డ్రైవింగ్‌పూ అవగాహనతో పాటు ట్రాఫిక్ సిగ్నల్స్ పై యువతకు అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, డ్రైవింగ్ రూల్స్ తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ద్విచక్ర వాహనదారులకు త్వరలో ఉచితంగా హెల్మెట్లు అందజేస్తామని ఆయన వెల్లడించారు. త్వరలో నియోజకవర్గ పరిధిలోని యువత ఉపాధికి జాబు మేళా నిర్వహించనున్నట్లు జీవన్ రెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్, వైస్ చైర్మన్ షేక్ మున్ను, పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, కౌన్సిలర్లు ఆకుల రాము, ఇంతియాజ్ అలీ, ఫయాజ్ అలీ, అథిక్ అహ్మద్, సుంకరి ఈశ్వరి రంగన్న, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

చింతల చెరువు తూము బాగు చేసిన విడిసి

నవతెలంగాణ-మాక్లూర్



తూమును బిగిస్తున్న వీడీసీ సభ్యులు

మండల కేంద్రంలోని చింతల చెరువు తూమును గ్రామ కమిటీ అధ్వర్యంలో రిపేర్ చేయించి గురువారం బిగించారు. గతంలో మిషన్ కాకతీయ పథకంలో సదరు కాంట్రాక్టర్ సరిగ్గా తూమును బిగించకపోవడంతో చెరువులోకి నీరంతా బయటకు వెళ్ళిపోయాయి. రైతులు సిమెంట్ సంచులతో మట్టి నింపి తూముకు అడ్డంగా వేసి నీటిని బయటకు వెళ్ళకుండా ఆపారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ అధికారులకు తెలిపిన పట్టించుకోకపోవడంతో గ్రామ కమిటీ అధ్వర్యంలో నూతన తూమును గ్రామ రైతుల సహకారంతో ఏర్పాటు చేశారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-తాడ్వాయి

రైతులు రైతు బీమా చెయించుకోని వారు, కొత్త పాసు పుస్తకం వచ్చిన వారు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు కొత్తగా పట్టాదార్ పాసుబుక్స్ వచ్చిన రైతులు 18-59 సంవత్సరాల వయస్సు రైతులు దరఖాస్తులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఎఈఓ)ల వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి రైతు భీమా దరఖాస్తు ఫారం, పట్టాదార్ ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, పట్టాదార్ రైతు దరఖాస్తు ఫారం నింపి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలని పేర్కొన్నారు. ఇంతకుముందు రైతుబీమా దరఖాస్తు చేసుకున్న రైతులు నామినీ మార్పు కోసం కూడా పైన తెలిపిన విధంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

తహసీల్దార్‌గా సంజయ్ రావు బాధ్యతలు స్వీకరణ



నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ తహసీల్దార్‌గా సంజయ్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. నిజాంసాగర్ మండలం నుండి దోమకొండకు బదిలీపై వచ్చినట్టు అధికారులు తెలిపారు. దోమకొండ ఇంచార్జ్ తహసీల్దార్‌గా కొనసాగిన కౌశిక పూర్తి బాధ్యతలు, రికార్డులు తహసీల్దార్‌కు అందజేశారు.

అటానమస్ గుర్తింపుతో

విద్యార్థులకు మరిన్ని ప్రయోజనాలు

- యుజిసి ద్వారా డిగ్రీ కళాశాలకు నిధులు
- బిచ్కుంద కాలేజీని సందర్శించిన కలెక్టర్ జితేష్ వీ పాటిల్



కలెక్టర్‌ను సన్మానిస్తున్న కళాశాల అధ్యాపకులు



లైబ్రరినీ పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-బిచ్కుంద

యూజీసీ ద్వారా బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వయంప్రతిపత్తి హెూదా (అటానమస్) గుర్తింపు లభించడంతో యూజీసీ నిధులతో డిగ్రీ కళాశాలలో అన్ని వసతులు సమకూర్చి అభివృద్ధి చేసుకొని కళాశాలలోని విద్యార్థులకు లాభం చేకూరుతుందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ అన్నారు. బిచ్కుంద మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. కళాశాలలో కంప్యూటర్ల ఏర్పాటుకు నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫారం, తాగునీటి ఆరో ప్లాంట్ సిబ్బంది కొరత లైబ్రరీ కి అవసరమయ్యే పుస్తకాలు తదితర విషయాలను ప్రిన్సిపల్ చంద్ర ముఖర్జీ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా లైబ్రరీ కంప్యూటర్ ల్యాబ్ పరిశీలించి త్వరలో ఏర్పాటు కృషి చేస్తామన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫారం కోసం ఎస్టిమేషన్ వేసి పంపాలని విద్యుత్ ఏఈకి ఆదేశించారు. కళాశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలు తొలగించి మొక్కలను నాటాలని అధికారులతో పాటు హరితహారం కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థులు భాగస్వామ్యమై మొక్కలను నాటి విద్యార్థి కమిటీలు వేసి శ్రమదానం చేసి మొక్కలను సంరక్షించేందుకు కృషి చేయాలి అన్నారు. కంప్యూటర్ ల్యాబ్లు అభివృద్ధి చేస్తానని, విద్యార్థులకు మంచినీటి కొరకు నూతన ఆరోప్లాంట్ ను ఏర్పాటు చేస్తానని, ఇతరులపై ఆధార పడకుండా ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులచే కళాశాలలో మొక్కలు నాటించాలని, హరితహారంలో భాగంగా ప్రతి సంవత్సరం వేయి మొక్కలు నాటి కళాశాలను హరితవనంగా మార్చాలని అన్నారు. కళాశాలలోని లైబ్రరీని, పచ్చదనాన్ని పరిశుభ్రతను చూసి అభినందించారు. మిషన్ భగీరథ త్రాగునీరు కళాశాలకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. డిగ్రీ కళాశాలకు ప్రభుత్వం ద్వారా తొమ్మిది ఎకరాల భూమి కేటాయించడం జరిగిందని కొందరు కొంత భూమిని కబ్జా చేశారని కళాశాల ప్రిన్సిపల్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సర్వే చేయించి హద్దులు పాతి కళాశాల కేటాయించిన భూమి కబ్జాకు గురికాకుండా చూడాలని తహసిల్దార్ భరత్ కు ఆదేశించారు. కళాశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు సిబ్బంది జిల్లా కలెక్టర్ ను సన్మానించారు. అటానమస్ సాధించినందుకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, ఎండిఓ ఆనంద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా, ఏపీవో అన్నపూర్ణ, ఆయా శాఖల అధికారులు కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

గల్ఫ్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలో ఉప్పల్వాయి గ్రామానికి చెందిన పురం సిద్ధిరాములు మస్కట్లో మృతి చెందగా గురువారం గల్ఫ్ కార్మిక సంఘం నాయకులు వారి కుటుంబానికి ఉప్పల్వాయిలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మస్కట్ ఇండియన్ ఎంబసీ హైమద్, సిద్ధిరాములకు సంబంధించిన వస్తువులను అందజేసి, రూ పదివేల , నిర్మల్ కు సంబంధించిన రాజేష్ రూ 5000, మండల గల్ఫ్ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు బండ సురేందర్ రెడ్డి రూ 2000 అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ.... ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ నిది కేటాయిస్తామని చెప్పి, ఇప్పటివరకు కేటాయించకపోవడం బాధాకరమని, వెంటనే గల్ఫ్ కార్మికులను ఆదుకోవడానికి, సంక్షేమం కోసం నిధులు కేటాయించాలని, నకిలీ గల్ఫ్ ఏజెంట్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, గల్ఫ్ బాధిత కుటుంబాలకు 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గల్ఫ్ సంక్షేమ సంఘం నాయకులు హైమద్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించొద్దు

- ఎస్ఐ డి.సుధాకర్



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-గాంధారి

మద్యం సేవించి వాహనాలు నడిపినా, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించినా కఠిన చర్యలు తప్పవని గాంధారి ఎస్ఐ డి.సుధాకర్ హెచ్చరించారు. గాంధారి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన చోటే నేరాలు ఎక్కువ జరుగుతున్నాయని తద్వారా సమాజానికి కీడు జరుగుతుందని ఆయన అన్నారు. గురువారం తిమ్మాపూర్ శివారులో వాహనాల తనిఖీలు చేపట్టగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన ఒకరిపై కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు. అదే విధంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపైన జరిమానా విధించినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వాహనాల తనిఖీలలో ఏఎస్సై గణేష్, కానిస్టేబుల్‌లు రాకేష్, భాను, సిబ్బంది మోతీలాల్, కిషన్ లు పాల్గొన్నారు

బీఆర్ఎస్ జుక్కల్ టికెట్ నాకే ఇవ్వాలే

- నాయకులు మద్దెల నవీన్ ప్రెస్‌మీట్

నవతెలంగాణ-పిట్లం

రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం జుక్కల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి టికెట్టు తనకు కేటాయించాలని మండల కేంద్రానికి చెందిన నాయకులు మద్దెల నవీన్ కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో జుక్కల్ నియోజకవర్గం నుండి టిడిపి, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేశానన్నారు. 2018లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో రాష్ట్ర రాజధాని లోగల పార్టీ ఆఫీస్ లో శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ బీబీ పాటిల్ ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సమక్షంలో తనకు జుక్కల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించాలని ఎమ్మెల్సీ కవితను కోరగా ఆమె స్పందించి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో పోటీ నుంచి విరమించుకున్నానన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ సామాన్య కార్యకర్తగా ఏ పదవి ఆశించకుండా నిస్వార్థంగా ప్రతి ఎలక్షన్లో పని చేసినందుకు గాను , పాత ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన తనకు రాబోవు ఎన్నికలకు గాను జుక్కల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా టిక్కెట్ తనకు కేటాయించాలని ఆయన కోరారు.

రుణమాఫీ చేయని పాలకులకు

- రైతుల కోసం మాట్లాడే హక్కు లేదు

నవతెలంగాణ- రామారెడ్డి

రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి, నమ్మించి మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి, పార్టీకి రైతుల కోసం మాట్లాడే హక్కు లేదని జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ కోఆర్డినేటర్ మహేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దళిత బంధు, బీసీ బంధు అని సంక్షేమ పథకాలను ప్రజలకు పంచుతున్నామని గొప్పలు చెప్పి, రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను బంద్ చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే రైతులకు రుణమాఫీ చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సొసైటీలో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

- టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్ మోహన్



మాట్లాడుతున్న మదన్‌మోహన్

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల సహకార సంఘంలో రూ.73.80 లక్షల భారీ కుంభకోణం జరిగిందని, అవినీతికి పాల్పడ్డ చైర్మన్ సీఈవో చర్యలు తీసుకొని డబ్బులు రికవరీ చేయించాలని రాష్ట్ర ఐటీ సెల్ చైర్మన్ మదన్ మోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం లింగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్దకు వెళ్లి అవినీతి అక్రమాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కుంబకోణనికి నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్ సీఈవో లను పదవి నుండి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ నారా గౌడ్, డాక్టర్ రాజు రఫిక్, వార్డు సభ్యులు మంద ప్రసాద్, గులాం, మాజీ సర్పంచి వడ్ల ఎల్లేశం సాయిరాం, రవికుమార్ గుప్తా, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరి నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-భిక్కనూర్



మాట్లాడుతున్న సర్పంచ్

మండలంలోని కంచర్ల గ్రామంలో గురువారం సర్పంచ్ చంద్రకళ మాధవరెడ్డి గౌడ సంఘం భవన ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సహకారంతో ప్రహరీ గోడ నిర్మాణానికి 4 లక్ష రూపాయలు నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యుల తరపున ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, సంఘం సభ్యులు సిద్ధ గౌడ్, బిక్షపతి, సత్యా గౌడ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ధరణిలో పేర్లు చేర్చకుంటే కోర్టుకే

- సాగులో ఉన్న రైతుల పేర్లు ధరణిలో అ చేర్పించాలి
- కాంగ్రెస్ నాయకులు మదన్ మోహన్ రావు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

గత 50 సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలు పంటలను సాగు సాగు చేసుకుంటున్నప్పటికిని సాగులో ఉన్న వారి పేర్లను ధరణిలో పొందుపర్చలేదని, వెంటనే వారి పేర్లను పొందుపర్చాలని, లేకుంటే కోర్టులో కేసు వేస్తానని కాంగ్రెస్ నాయకులు మదన్ మోహన్ రావు ప్రభుత్వాన్ని స్పష్టంచేశారు. గురువారం లింగంపేట్ మండల కేంద్రంలో రైతులతో కార్యకర్తలతో ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో చంద్ర రాజేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ మాట్లాడుతూ లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన 170 కుటుంబాల రైతులు 983 సర్వే నంబర్లో 450 ఎకరాల భూమిని గత 50 సంవత్సరాల నుండీ సాగు చేస్తున్నారు. ఇట్టి భూమికి గతంలో ప్రభుత్వం పట్టాలు అందించి రైతు బంధులు డబ్బులు కూడా వచ్చినట్టు తెలిపారు. ఇప్పుడు ధరణి నుండి తొలగించి, రైతు బంధు డబ్బులు వేయడం లేదని, అలాగే ఆ భూమిలో పండిన పంటను కూడా మార్కెట్ కొనడం లేకపోవడముతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుబంధు రైతు రైతు బీమాకు నిరుపేద రైతులు దూరం కావడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం రైతులను ఇలా మోసం చేసి నడి రోడ్ మీద పడేస్తుంది ఆయన మండిపడ్డారు. గతంలో ఇదే విధంగా సదాశివానగర్ మండలం యాచారం మరియు లింగంపల్లి గ్రామాల్లో రైతు సమస్యలపై కొట్లాడి వారి సమస్యను పరిష్కారించిన విషయాన్ని గుర్తుచేశారు. అధైర్యపడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ నారా గౌడ్, ఆరిఫ్, రాజు, అంజయ్య, వార్డ్ సభ్యులు మంద ప్రసాద్, మండల రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

మున్సిపల్‌కు మంచి పేరు తీసుకురండి

- కార్మికులతో మున్సిపల్ చైర్మన్



హాజరు పట్టికను తనిఖీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి


వర్షాకాలం వచ్చిన సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రత చేయవలసిన పని మున్సిపల్ కార్మికుల తోని సాధ్యమని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ కార్మికులకు వివరించారు. గురువారం ఉదయం ఐదు గంటల సమయంలో మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేసి వారికి పలు సూచనలు చేశారు. పట్టణంతో పాటు మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వీధిలోని పరిశుభ్రత చేయాలని వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రమాదం ఉన్నందున డ్రైనేజీలు ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని రోడ్డుపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని కార్మికులకు వివరించారు. పట్టణ వ్యాపారులు మరియు ప్రజలు సహకరించాలని వర్షాకాలంలో రోడ్డుపై చెత్త వేయరాదని ప్రతిరోజు మున్సిపల్ చెత్త వాహనాలు తిరుగుతున్నప్పటికీ కొంతమంది వ్యాపారులు రోడ్డుపైన చెత్త వేస్తున్నారని అన్నారు వచ్చే ఆదివారం బోనాల పండుగ సందర్భంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రజలు శాంతియుతంగా బోనాల పండుగ నిర్వహించుకోవాలని చైర్మన్ కోరారు.

రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజల సురేందర్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/దోమకొండ

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే జాజల సురేందర్ డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో గురువారం అంబేద్కర్ చౌరస్తా నుండి తహశీల్దార్ కార్యాలయం వరకూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు వ్యతిరేక పార్టీ అని మరోసారి కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయటపడిందని అన్నారు. బిఆరెస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచితంగా కరెంట్ ఇస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం అమెరికాలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ 3 గంటల కరెంట్ ఇస్తాను అనటం వారి రైతు వ్యతిరేక విధానాలను స్పష్టంగా కనిపిస్తున్నాయి అని అన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్ ది అని, ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేస్తే మళ్ళీ కరెంట్ కష్టాలు వస్తాయని అలాంటి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, బిఆరెస్ మండల అధ్యక్షుడు జలందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అధిములం సతీష్, ఎంపీపీ మాధవి బలరాజ్ గౌడ్, జడ్పీటీసీ ఉష గౌడ్, ఎ ఎం సి చైర్మన్ కాశినారాయణ, సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింహులు, బిఆరెస్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి

సబ్‌స్టేషన్ ఎదుట రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



దోమకొండ:

దోమకొండ: దోమకొండ మండల కేంద్రంలోని బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో గురువారం పలు వీధుల గుండా నిరసన గా బైక్ ర్యాలీ నీ నిర్వహిస్తూ రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినదాలు చేశారు. అనంతరం సబ్ స్టేషన్ ఎదుట రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కానుగంటి శారద నాగరాజు,రైతుబంధు సమితి మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం "రైతే రాజు" అనే నినాదంతో సీఎం కెసిఆర్ వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందిస్తుంటే.. రేవంత్‌రెడ్డి మూడు గంటలు ఇస్తే సరిపోతుంది అనడం సిగ్గు చేటు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్. సీడీసీ చైర్మన్ నర్సయ్య,ఉప సర్పంచ్ గజవడ శ్రీకాంత్ సొసైటి చైర్మన్ తిరుపతి గౌడ్ ,నాల్లపు శ్రీనివాస్, దోమకొండ మండల గ్రామ సర్పంచ్ లు నాయకులు పార్టి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నోటుబుక్కులు అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంట జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం ప్రభుత్వ అందజేస్తున్న నోటి పుస్తకాలను విద్యార్థులకు ఎంపిటిసి రాజేందర్, ఎస్ఎంసి వైస్ చైర్మన్ చిన్నస్వామి అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్‌గా శివాని

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలో గల ఎస్.బి.ఐ బ్యాంకు మేనేజర్ గా శివాని బాధ్యతలు తీసుకున్నారు. అంతకుముందు మేనేజర్‌గా పనిచేసిన ఆనంద్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి బదిలీ కాగా ఆయన స్థానంలో హైదరాబాదులోని షేర్ లింగంపల్లి బ్రాంచ్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న శివానిని బదిలీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఖాతాదారులకు బ్యాంకు ద్వారా మెరుగైన సేవలు అందజేస్తున్నట్టు తెలిపారు.

యాచారం కార్యదర్శిగా వనజ

నవతెలంగాణ-సదాశివనగర్



కార్యదర్శిని సన్మానిస్తున్న సర్పంచ్

సదాశివనగర్ మండలం యాచారం తండా నూతన గ్రామ పంచాయతీ సెక్రటరీగా వనజ గురువారం బాధ్యతలు స్వీకరించినట్లు సర్పంచ్ లత తెలిపారు. కార్యదర్శి వనజకు గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం బదిలీపై వెళ్తున్న సెక్రటరీకి నాగరాజు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్‌లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అనుచితన వ్యాఖ్యలు చేస్తే సహించబోం

నవతెలంగాణ-లింగంపేట్

సొసైటీలో అక్రమాలపై ఎమ్మెల్యే మౌనం వహిస్తున్నాడని టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్‌మోహన్‌రావు ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తన స్థాయికి తగదని, అనుచిత వ్యాఖ్యలను సహించబోమని బిఆర్ఎస్ అధ్యక్షుడు దివిటి రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవినీతిపై ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధమూ లేదని, అక్రమాలు జరిగి ఉంటే చైర్మన్ మరియు సీఈవో పై చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. ఎమ్మెల్యేని విమర్శించే అర్హత మీకు లేదన్నారు. వార్డు సభ్యులుగా గెలవని మీరు ఎమ్మెల్యేను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ గరీబున్నిసా నయీం, వైస్ ఎంపీపీ విటల్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బండి రాజయ్య, సర్పంచులు రవీందర్ నాయక్, భీమ్‌రావు, వివేకానంద, లక్ష్మణ్, పీర్ సింగ్, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు పాడె వితరణ

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని కేమ్రాజ్‌కల్లాలీ గ్రామానికి అంత్యక్రియలకు వినియోగించే పాడేను సర్పంచ్ రమేశ్‌దేశాయి తన తండ్రి గణేశ్ దేశాయి జ్ఞాపకార్థం గురువారం అందజేశారు. అదే విధంగా గ్రామంలో ఎవరైనా చనిపోతే వారి జ్ఞాపకార్థంగా ఒక మొక్కను నాటనున్నట్టు తెలిపారు.

నేడు దోస్త్ స్పెషల్ కేటగిరి విద్యార్థుల సర్టిఫికెట్ పరిశీలన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి (దోస్త్ 2023) స్పెషల్ కేటగిరికి సంబంధించిన PH/CAP,NCC, Extra curricular activitiesఅభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఈ నెల14 న శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీ లోని పరిపాలన భవనంలోని డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్ కార్యాలయంలో జరుగుతుందని తెలంగాణ యూనివర్సిటీ దోస్త్ కో ఆర్డినేటర్ డాక్టర్ సంపత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. వెరిఫికేషన్ కు వచ్చే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు అదనంగా మరో రెండు సెట్ల జిరాక్స్ పత్రాలను తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు www.telanganauniversity.ac.in వెబ్ సైట్‌ని సంప్రదించాలని కోరారు.

ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

మరణించిన పోలీస్ శాఖ సిబ్బంది కుటుంబానికి చెక్కును ఇన్చార్జ్ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ గురువారం అందజేశారు. రూ.8లక్షల భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కును పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ రవి సతీమణి ఎన్. జయవిజయకు అందజేశారు. కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) జి. మధుసుదన్ రావు నిజామాబాద్ ఎ.సి.పి కిరణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాష, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రేపు మహాధర్నాకు తరలిరావాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు గురువారం నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. యూనివర్సిటీలోని ఆర్ట్ అండ్ సైన్స్ కాలేజ్ ముందు ర్యాలీ నిర్వహించి తమను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వి దత్త హరి పాల్గొని మాట్లాడుతూ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఈనెల 15 ఉస్మానియా యూనివర్సిటీలో చేపట్టే మహాధర్నా కార్యక్రమానికి రాష్ట్రం లోని 12 యూనివర్సిటీ లకు చెందిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

18 వరకు ఏంఈడి

1, 3వ సెమిస్టర్ పరీక్షల ఫీజు గడువు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఏంఈడి కోర్సుకు చెందిన 1వ,3వ సెమిస్టర్ రెగ్యులర్ థియరీ, ప్రాక్టికల్ బ్యాక్లాగ్ పరీక్షలకు ఫీజు చెల్లించేందుకు ఈనెల 18 వరకు గడవు ఉందని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్. అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.100రూపాయల అపారద రుసుం తో ఈ నెల 20 వరకు చెల్లించుకోవచ్చుని పేర్కొన్నారు. సంబంధిత విద్యార్థులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు www.telanganauniversity.ac.in వెబ్ సైట్ సంప్రదించాలని సూచించారు.

సెమిస్టర్ రెగ్యులర్ ప్రాక్టికల్ పరీక్షల తేదీల్లో మార్పు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో గల డిగ్రీ బిఏ, బీకాం, బిఎస్సి, బీబీఏ, కోర్సులకు చెందిన 2వ 4వ, 6వ సెమిస్టర్ రెగ్యులర్ ప్రాక్టికల్ పరీక్షల తేదీలను మార్పు చేస్తూ తెలంగాణ యూనివర్సిటీ పరీక్షలు నియంత్రణధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ రీషెడ్యూల్‌ను గురువారం విడుదల చేశారు. డిగ్రీ 2వ,4వ,6వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలకు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్షలు సెట్-1, గ్రూప్ ఏకి సంబంధించిన కళాశాలల్లో జులై 19 నుంచి 24వ వరకు జరుగుతాయని, గ్రూప్ బీకి చెందిన కళాశాలల్లో ఈనెల 27 నుంచి ఆగస్టు 02వ వరకు, అదే విదంగా స్టాటిస్టిక్స్ ప్రాక్టికల్ / ప్రాజెక్టు ఎగ్జామినేషన్ పరీక్ష సెట్-2లో గ్రూప్-ఏకి చెందిన కళాశాలల్లో ఈనెల 25, 26న జరుగుతుందని, గ్రూప్-బీకి చెందిన కళాశాలల్లో ఆగస్టు 03మరియు 4వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కార్మిక గర్జనను జయప్రదం చేయండి




కార్మిక గర్జన పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మిక గర్జన పోస్టర్లను శ్రామిక భవన్ కోటగల్లిలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 4న హైదరాబాద్‌లో వేలాదిమంది కార్మికులతో కార్మిక గర్జన నిర్వహిస్తున్నామన్నారు. కార్మిక వర్గానికి అందుతున్న వేతనాలతో వారి జీవనం కష్టంగా మారిందన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక అనుకూల చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ కంపెనీలకు అనుకూల చట్టాలను తీసుకొస్తుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా శ్రమదోపిడికి పాల్పడుతున్నదన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలన్నారు. ఆటో మోటారు, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. సామాజిక భద్రత, పనిగంటల తగ్గింపుకై పోరాడుదామన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ కోసం ఉద్యమించాలన్నారు. ఆటో, మోటారు, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పెంచాలన్నారు. బీడీ కార్మికులకు జీవన -భృతి, అసంఘటిత కార్మికులందరికీ కనీస పెన్షన్ ఇవ్వాలన్నారు. కనీస వేతనాల 5 జీవోల గెజిట్ విడుదల చేయాలని, మిగతా 68 షెడ్యూల్ జీవోలు పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనాలు సవరించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం కార్మిక గర్జన చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తన్న, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి బీ.మల్లేష్, నాయకులు శివకుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆర్డిఓను కలిసిన తహసీల్దార్లు

నవతెలంగాణ-ఆర్మూర్



ఆర్డీవోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న తహసీల్దార్లు

రెవెన్యూ డివిజనల్ అధికారిగా టీవీ వినోద్ కుమార్ బాధ్యతలు స్వీకరిం చిన సంద ర్భంగా గురువారం డివిజన్లోని తహసిలా ్దరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ తహసిల్దార్ వేణు గోపాల్ గౌడ్, డొంకేశ్వర్, జక్రాన్‌పల్లి, ముప్కాల్, డొంకేశ్వర్, మెండోరా, ఆలూరు తహసిల్దార్లు రవి మల్లేష్ ,శ్రీకాంత్, సతీష్ రెడ్డి, దత్తాద్రి డిటి విజయకాంత్ తదితరులు ఉన్నారు.

శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన వడ్డీ మోహన్ రెడ్డి

నవతెలంగాణ-రెంజల్

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని వీరన్నగుంట గ్రామానికి చెందిన వడ్డే శ్రీను కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఆయన కుటుంబానికి బిజెపి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు మిద్దె శంకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు మేక సంతోష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమ్మె విఛ్చిన్నం చేయడం కాదు..

సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

- సిఐటియు నాయకుల డిమాండ్
- కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వంటావార్పు

పంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా గురువారం 8వరోజు మండలాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పలుచోట్ల కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. కొన్నిచోట్ల వంటావార్పు చేపట్టారు.

నవతెలంగాణ-విలేకరులు



మోపాల్ : ర్యాలీగా వెళ్తున్న నాయకులు, కార్మికులు

మోపాల్: గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేసే బదులు సమస్యలను పరిష్కారంపై దృష్టి పెట్టాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా గురువారం కార్మికుల ఎండిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం అక్కడినుండి ప్రదర్శనగా అంబేద్కర్ విగ్రహం వరకు వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమ్మెను విచ్చినం చేయటానికి అధికారులు ప్రభుత్వం కార్మికులపై బెదిరింపులకు, వేధింపులకు పాల్పడటంతో పాటు పోటీ కార్మికులను తీసుకొచ్చి ఉద్యమాన్ని నీరుగార్చటానికి ప్రయత్నం చేయటం సరైంది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాలని, జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి పీఎఫ్, ఈఎస్ఐ అమలు జరపాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమ్మె ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలిగితే దానికి ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని, అందుకు జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్మికులు తమ సమస్యలపై నినాదాలు ఇస్తూ నిరసన తెలిపారు. ఇందులో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్షు లు ధర్మానంద్, మండల నాయకులు ప్రదీప్, శ్రీనివాస్, ఎల్లయ్య, పోశెట్టి, విజయ్, రాము లు పాల్గొన్నారు.

ఎడపల్లి: మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌వద్ద గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులతో పాటు సిబ్బంది కళ్లకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల జేఏసి చైర్మన్ జంగం గంగాధర్ మాట్లాడారు. సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె విరమించేదిలేదని ఆయన స్పష్టం చేశారు. బిల్ కలెక్టర్ రాజు ,పాండు, పద్మావతి, రైమత్, జేఏసీ మండల నాయకులు గంగరాజు, కుంట సంతోష్, గారిగిండ్ల శ్రీనివాస్ స్వామి, ప్రవీణ్ , పద్మ, అబ్బవ్వ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. పంచాయతీ కార్మికుల సమ్మె 8వ రోజుకు చేరుకుంది. తమ సమస్యలు పరిష్కరించి వేతనాలు పెంచి డిమాండ్లు తీర్చాలని అన్నారు.

కోటగిరి: మండల కేంద్రంలో కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె 8వ రోజు వంటా వార్పు చేసి నిరసన తెలిపారు. కార్మికుల సమ్మె శిబిరాన్ని సీపీఐ(ఎం) నాయకులు మహమ్మద్ ఖాన్, డీవైఎఫ్ఐ నాయకులు శోభన్ సందర్శించి మద్దతు తెలిపారు కార్మికులు పోశెట్టి, ఆనంద్, ఈశ్వర్, మక్కవ్వ, సాయవ్వ, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు

డిచ్‌పల్లి: న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పరిష్కరించాలని బీఎస్పీ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. గురువారం డిచ్ పల్లి మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ వద్ద గ్రామ పంచాయతీ కార్మికుల దిక్ష శిబిరంవద్ద బహుజన సమాజ్ పార్టీ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కళా శ్రీనివాస్ మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో జీపీ కార్మికులు కుటుంబాలను పోషించు కుంటున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ నేరవేర్చాలని అయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు హర్షద్ బాయ్, ప్రభుదాస్, రణవీర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి : సమస్యల పరిష్కారంకోసం గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం నాటికీ 8వ రోజుకు చేరింది. ఈసందర్భంగా ప్రజాపంథా మండల కార్యదర్శి మోపాల్ సాయిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ... పంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ చేపడుతున్న సమ్మె వారం రోజులైనా ప్రభుత్వం పట్టించుకోక పోవడం బాధాకరమని అన్నారు. ఈసందర్భంగా కార్మికులు తమ కళ్లకు నల్లబ్యాడ్జీలు కట్టుకుని ప్రభుత్వానికి నిరసన తెలిపారు, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి, ప్రజాపంథా నాయకుడు విలాస్, సులోచన, సాయవ్వ, రాములు, వెంకట్,లక్ష్మితదితరులు పాల్గొన్నారు.



కోటగిరి: వంటావార్పు చేస్తున్న కార్మికులు



డిచ్‌పల్లి: మద్దతు తెలుపుతున్న బీఎస్పీ నాయకులు



ఎడపల్లి :కండ్లకు గంతలు కట్టుకున్న కార్మికులు

ప్రజలతో సత్సంబంధాలకే కార్డెన్‌సెర్చ్

- కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రామ్ ఏసీపీ కిరణ్‌కుమార్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ ఇంచార్జి పోలీస్ కమిషనర్ సిహెచ్. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 5వ పీఎస్ పరిధిలో భారతి రాణి కాలని (డబుల్ బెడ్ రూమ్ కాలని) అసిస్టెంటు కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎమ్. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో 'కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రామ్ కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్‌లో నేరాల నియంత్రణలో భాగంగా ముందు జాగ్రత్తగా టౌన్ 5 పోలీస్ స్టేషన్ పరిదిలో దాదాపు 140 మంది పోలీస్ సిబ్బందితో వాహనాల డాక్యూ మెంట్లు ఉన్నాయా.. లేదా.. అని ఆరాతీయడం జరిగింది. ఎలాంటి కాగితాలు, నెంబర్ ప్లేట్లు లేని మొత్తం ద్విచక్ర వాహనాలు 72, ఆటోలు 21, కార్లు5 స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. ప్రజలతో సత్సంబందాల కోసం ఈ కమ్యూనిటి కాన్ టాక్టు ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.



మాట్లాడుతున్న ఏసీపి కిరణ్‌కుమార్

వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, హెల్మెట్ ధరించాలని, వాహనాల పత్రాలు తమవద్ద ఉంచుకోవాలని, సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, పరిచయం లేని వారు ఆన్లైన్ ద్వారా మన సమాచారం అడిగినట్లయితే ఇవ్వరాదని తెలిపారు. పిల్లలకు ఫోన్లు ఇవ్వరాదని, బ్యాంక్ నుండి మాట్లాడుతున్నామని బ్యాంక్ సమాచారం అడిగిన ఇవ్వరాదని, లక్కీడ్రా పేరుతో ఎవ్వరికి డబ్బులు ఇవ్వరాదని, ఆన్లైన్ ఫ్రాడింగ్ మోసాలకు గురికాద్దని అన్నారు. మోసానికి గురయినవారు వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని లేదా డయల్ 100 లేదా 1930కు సంప్రదించాలని, ఎవ్వరు కూడా ఎలాంటి పరిచయంలేని వారికి ఇల్లు కిరాయి ఇవ్వవద్దని, కొత్త వ్యక్తులకు ఇంటిని కిరాయికి ఇచ్చేటప్పుడు పూర్తి సమాచారం తెలుసుకోవాలని, సిసి కెమెరాల ఏర్పాటు వల్ల నేరగాళ్లను పట్టుకో వడానికి దోహదపడుతుందన్నారు. గంజాయికి సంబందించిన సమాచారాం తెలిసినట్లయితే పోలీసులకు తెలపాలన్నారు. లోన్ యాప్ప డౌన్లోడ్ చేసుకోరాదని, వాట్సప్ లేదా ఫేస్ బుక్ ద్వారా ఎవ్వరివైనా ఫొటోలు ఉపయోగించి ఆపదలో ఉన్నామని డబ్బులు తొందరగా పంపుమంటే పంపకూడదని, దానికోసం ఫోన్చేసి పూర్తి విషయాలు కనుక్కోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా నార్త్ రూరల్ సి.ఐ సతీష్ కుమార్, టౌన్ 5 ఎస్.ఐ డి. సాయినాద్, సి.ఐలులు 05 మంది, ఎస్.ఐ.లు 14 మంది, ఎ.ఎస్.ఐలు / హెడ్ కానిస్టేబుల్స్/ కానిస్టేబుల్స్ / మహిళా పోలీస్ / మహిళా హెూమ్ గార్డులు 100 మంది పోలీస్ సిబ్బంది మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ముప్కాల్‌లో 111.4 మి.మీటర్ల వర్షపాతం

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలో గురువారం ఉదయం వరకు 111.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ ఏఎస్వో నరేష్ తెలిపారు. రానున్న రెండు రోజుల పాటు వాతావరణంలో మార్పులేమి ఉండవని అన్నారు.

ఇంగ్లీషు ఉపాధ్యాయులు కావలెను

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో (ఇంగ్లీషు సబ్జెక్టు) బోధించుటకు ఉపాధ్యాయులు కావాలని ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ పిప్పేర గణేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని కోరారు. లేదా 9441043002 నంబర్‌ను సంప్రదించవచ్చుని తెలిప్నారు. డిగ్రీతో పాటు డీఎడ్, బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు.

అడిగిన వారందరికీ ఉపాధి కల్పించాలి

- డీఆర్డీఓ, డీఆర్డీఏ పీడీ చందర్ నాయక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పని అడిగిన ప్రతీ ఉపాధి కూలికి పని కల్పించాలని డీఆర్డీఓ, డీఆర్డీఏ పీడీ చందర్ నాయక్ సిబ్బందికి ఆదేశించారు. గురువారం డిచ్ పల్లి మండల కేంద్రంలోని ట్రైజం ట్రైనింగ్ సెంటర్ లో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పిడి చందర్ నాయక్ పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత వర్షాకాలంలో అన్ని గ్రామాలలో ఫీడర్, ఫీల్డ్ ఛానల్స్ పూడిక తీత పనులు చేపట్టాలని, తద్వారా పంటలకు ఆటంకాలు లేకుండా నీరు అందించవచ్చని తెలిపారు. పంట పొలాల మధ్య నుండి రోడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా హరితహారంలో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటి సంరక్షించాలని ఆదేశించారు. గత సంవత్సరం పూర్తి చేసిన పని దినాలకు ఈ సంవత్సరం సాధించిన పని దినాలకుగల వ్యత్యాసాన్ని గ్రామాల వారిగా సమీక్ష నిర్వహించి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఉపాధి కూలీలకు కనీసం 250 రూపాయల వరకు రోజు వారి కూలి వచ్చేలా పని కల్పించాలని అన్నారు. ఇందుకు సాంకేతిక సహాయంపై ఉపాధి కూలీలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఉపాధి కూలీలలో అర్హత కలిగిన యువకులకు ఉన్నత శిక్షణకు ఎంపిక చేయాలని ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా లోని ప్రతీ మండలానికి కనీసం 50మంది అర్హత కలిగిన వారిని గుర్తించి మొత్తంగా 1350 మందికిగాను ఇప్పటికి 960 మంది గుర్తించడం జరిగిందని, మిగతా వారిని రెండు రోజులలో గుర్తించాలని అన్నారు. అమృత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతికి అనువైన స్థలాలో ఊట కుంటల నిర్మాణంకోసం గుర్తించాలని ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ డిఆర్డిఓ సంజీవ్ కుమార్, అసిస్టెంట్ పి డి అంబల ఓంపల్, ప్లాంటేషన్ మేనేజర్ కపిల్, ప్లాంటేషన్ సూపర్ వైజర్ గంగాధర్, హెడ్ మేనేజరు నర్సింలు, అడిషనల్ డిఆర్పి సుశీల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీ చందర్‌నాయక్

డిగ్రీ సెమిస్టర్ పరీక్ష వాయిదా

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ 2వ, 4వ, 6వ సెమిస్టర్ రెగ్యులర్, 1వ, 3వ,5వ సెమిస్టర్ బ్యాక్లాగ్ థియరీ పరీక్షలు ఈనెల 17 న బోనాల సెలవు కారణంగా మరుసటి రోజు 18 న జరుగు తుందని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ విషయం గమనించాలని సూచించారు. పూర్తి వివరా లకు www.Telanganauniversity.ac.in వెబ్ సైట్ సంప్రదించాలని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గురువారం కాంగ్రెస్ పార్టీ అర్బన్ ఇంచార్జ్ తాహెర్ బిన్ అందం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ సాధనకు అహర్నిశలు కష్టి చేస్తున్నానని రైతులకు నిరుద్యోగులకు అన్ని విధాలు అండదండలుగా ఉంటూ కావలసిన సదుపాయాలు కల్పిస్తున్నారని ప్రగల్బాలు పలుకుతున్న ముఖ్యమంత్రి రైతులకు 24 గంటల ఉచితంగా కరెంట్, రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ అయ్యాయని ప్రశ్నించారు. మూడు గంటల విద్యుత్ అని రేవంత్ రెడ్డి అన్నారని ప్రచారం చేయడమే తప్ప రైతులకు 24 గంటల కరెంట్ ఎప్పుడు ఇచ్చారని ఆయన మండిపడ్డారు. సమస్యలను పట్టించుకోకుండా తమ పదవిని కుర్చీని కాపాడుకోవడం కోసం పాకులాడుతున్నారు తప్ప రైతులకు చేసింది ఏమీ లేదని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మిషన్ భగీరథ. మిషన్ కాకతీయ లాంటి కమిషన్ల పనులు చేసి రాజకీయపరంగా లబ్ది పొందారని, ప్రజలకు మాత్రం ఒరిగింది ఏమీ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ముఖ్యమంత్రి కళ్లు తెరిచి 24 గంటల ఉచిత కరెంటు, 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయాలని అన్నారు. లేకుంటే రానున్న ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాకారం రవి, నర్సారెడ్డి, ఎర్రన్న, రమేష్, చందర్, గోవర్ధన్, సంతోష్, సిరికొండ మండల యూత్ అధ్యక్షులు భూషణ్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షల్లో ఒకరు డిబార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో గురువారం ఉదయం జరిగిన డిగ్రీ 5వ రెగ్యులర్ బ్యాక్ లాక్ సెమిస్టర్ పరీక్షలో 89మంది విద్యార్థులకు గాను 67మంది హాజరయ్యారని, 22మంది గైర్హాజరయ్యారని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షాల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలో ఒకరు డిబార్ అయ్యారని పేర్కొన్నారు.

తరుగు పేరిట రైతులను ముంచిన ఘనత కేసీఆర్‌దే

- మిల్లర్ల దగ్గర వసూల్ చేసి చెల్లిస్తాం
- మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం తరుగు పేరిట రైతులను నట్టేట ముంచుతుందని, రాష్ట్ర ప్రభుత్వాన్ని మిల్లర్లు శాసించే స్థాయికి చేరుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముక్కు పిండి మిల్లర్ల దగ్గర వసూల్ చేసి నయాపైసా చొప్పున నష్టపోయిన రైతులకు చెల్లిస్తామని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇంఛార్జి డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. గురువారం ఇందల్ వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో వడ్ల రాజు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకొని మతుని భార్య వరలక్ష్మీ రూ.5వేల ఆర్థిక సహాయం అందించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామంలో దేవి శంకర్ అత్తమ్మ బాకరం నర్సవ్వ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మల్లాపూర్ గ్రామంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రతి పంటకు ప్రభుత్వం 3వేల కోట్ల రూపాయలు మిల్లర్ల దగ్గర వసూలు చేస్తున్నారని, అందులో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ వాటా ఎంత అని ప్రశ్నించారు. తరుగు పేరిట రైతులను నట్టేట ముంచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మిల్లర్ల దగ్గర ముక్కు పిండి వసూల్ చేసి నయాపైసా చొప్పున నష్టపోయిన రైతులకు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, జంగిలి లక్ష్మీ, గోపాల్, కుమ్మరి గంగాధర్, కర్నమోహన్, ప్రకాష్, నారాయణ, తులం నర్సయ్య, కొలిమికాడి గంగాధర్, లక్ష్మణ్ గౌడ్, ధర్మారం రాజేందర్, కంచెటి గంగాధర్, మూడేళ్ల లింబాద్రి, రేపల్లె భూమన్న, దేవి శంకర్, రాజన్న, ఆశిష్, శ్రీరామ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



పరామర్శిస్తున్న భూపతిరెడ్డి

కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలి

- ఏఐటీయూసీ

నవతెలంగాణ-ఆర్మూర్

11వ పిఆర్సి కాల పరిమితి ముగిసినందున 12వ పిఆర్సి కమిటీ వేసి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ. పి. నర్సింగ్ రావు అన్నారు. మున్సిపల్ కార్మికులు, సిబ్బంది, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రెండవ మహాసభ పట్టణంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. కార్మికులకు పెరిగిన వేతనాలు బకాయిఉన్న ఎనిమిది నెలల ఏరియర్స్ చెల్లించాలని, కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ క్రమబద్ధంగా అమలు జరగాలని అన్నారు. నూతనంగా తీసుకున్న డ్రైవర్లకు డ్రైవర్లకు జీతాలు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన వెయ్యి రూపాయలు ఇవ్వాలని ఆయన కోరారు ఈసందర్భంగా ఆర్మూర్ మున్సిపల్ కార్మికుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పి. నర్సింగ్ రావు, అధ్యక్షులుగా బాబురావు, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ రఫీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఎన్ రవి, గంగ మోహన్, రాహుల్, ఎన్‌సి. అశోక్, జాయింట్ సెక్రెటరీలుగా దేవల రాజు, మైదం చిన్ను బాయి, సుభద్ర. వెంకటేష్, అనిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వి మోహన్, ఉషోదయ్, పోత శ్రీనివాస్, జాకీర్, హుస్సేన. నలిని, భూమన్న, సి రమేష్, కోశాధికారిగా. టి భాను. సభ్యులుగా 12 మందిని ఎన్నుకున్నారు.

మధ్యాహ్న భోజనం వెంటనే ప్రారంభించాలి



నవతెలంగాణ-బోధన్‌టౌన్

మధ్యాహ్న భోజనం వెంటనే ప్రారంభించాలని టీజీవీపీ నాయకులు అన్నారు. బోధన్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు నాగేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె వలకల పాఠశాలలో మూడు రోజుల నుంచి భోజనం వండకపోవడంతో విద్యార్థులు ఇంటి నుంచి టిఫిన్ తెచ్చుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో టీజీవిపి సభ్యులు ఉన్నారు.

రివర్స్ పంపింగ్‌తో ఎస్సారెస్పీని నింపడం అద్భుతం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వరద కాలువలో రివర్స్ పంపింగ్ ద్వారా కాలేశ్వరం గోదావరి జలాలతో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును నింపడం అద్భుతమని కోనా సముందర్ సర్పంచ్ ఇంద్రాల రూప రాజేందర్ అన్నారు. మండలంలోని కోనా సముందర్ క్లస్టర్ పరిధిలోని రైతులు, మహిళా రైతులతో కలిసి గురువారం ముప్కాల్ పంప్ హౌస్ ను సందర్శించేందుకు ఐదు బస్సుల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ముప్కాల్ పంపు హౌస్‌ను, వరద కాలువ ద్వారా రివర్స్ పంపింగ్ తో ఎస్సారెస్పీని నింపుతున్న తీరును, ఎస్సారెస్పీ ప్రాజెక్టులో కలుస్తున్న కాలేశ్వరం గోదావరి జలాలను రైతులతో కలిసి సర్పంచ్ దంపతులు తిలకించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రూప రాజేందర్ మాట్లాడుతూ 300 కిలోమీటర్ల దూరంలోని కాలేశ్వరం జలాలను వెనక్కు తీసుకొచ్చి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నింపడం నిజంగా అద్భుతమన్నారు. ఇది కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం మంత్రి ప్రశాంత్ రెడ్డి కషివల్లే సాధ్యమైందన్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతులు సాగునీటి కోసం మహారాష్ట్రలో ప్రాజెక్టు ఎగువ భాగంలో కురిసే వర్షాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఇక లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో అమీర్ నగర్ సర్పంచ్ పుప్పాల గంగాధర్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కాలేరు శేఖర్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, సింగల్ విండో చైర్మన్ సామా బాపురెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలావత్ ప్రకాష్, టిఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు లుక్క గంగాధర్, పెరుమండ్ల రాజా గౌడ్, మహిళా రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శ్రీరాంసాగర్‌కు వెళ్లిన నాయకులు, కార్యకర్తలు, రైతులు

వృద్ధులకు అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న రోటరీ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని అంకాపూర్ గ్రామంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో గురువారం రోటరీ మాజీ అధ్యక్షులు రాజ్ కుమార్ అగర్వాల్, కామాక్షి అగర్వాల్ లాలన వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ అగర్వాల్ వారి సదుపాయాలు వసతులు తెలుసుకొని భవిష్యత్తులో తన వంతు సేవలు ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు పట్వారీ గోపీకృష్ణ, కార్యదర్శి తులసి పట్వారి కోశాధికారి లక్ష్మీనారాయణ, లాలన ఆశ్రమ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రెండు ఆవులు మృతి

- గాయపడ్డ మరో నాలుగు ఆవులు

నవతెలంగాణ-ధర్పల్లి

మండలకేంద్ర శివారు ప్రాంతంలోని మద్దుల్ ఎక్స్ రోడ్డులో గురువారం టిప్పర్ ఢీకొని మూగజీవాలు మృత్యువాతపడ్డాయి. స్థానికుల వివరాల ప్రకారం.. ఇంద ల్వాయి నుండి ధర్పల్లి వైపు వస్తున్న టిప్పర్ వాహనం ఎదురుగా వెళుతున్న ఆవుల మందను ఢీకొట్టింది. ఈఘటనలో ఆవులు గాయపడగా అందులో రెండు ఆవులు అక్కడే మృత్యువాతపడ్డాయి. నాలుగు ఆవులకు కాళ్ళు విరిగి నడవలేని స్థితిలో పడిఉన్నాయి. ప్రమాద విషయం తెలుసుకున్న ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి తన సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. సిరికొండ మండలానికి చెందిన పందిమడుగు గుట్ట తండాకు చెందిన భూక్యా బంతికి చెందిన ఆవుల మందను ఊరూర మేపు పేడ అవసరము ఉన్న రైతుల పంట పొలాల్లో రాత్రుల్లో సేద తీరుస్తూ ఉంటాడు. ఈక్రమంలోనే ధర్పల్లి వైపునుండి తండాకు వెళ్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి మూలమలుపు ఒక కారణమైతే మరొకటి డ్రైవర్ అజాగ్రత్త, అతివేగమని తెలిపారు. కేసునమోదు చేసి దయాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



గాయపడిన, మృత్యువాత పడిన ఆవులు

సఫాయి కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడాలి

నవతెలంగాణ-ఆర్మూర్/భీంగల్

సఫాయి కార్మికులే నిజమైన దేవుళ్ళు అని దండం పెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు సఫాయి కార్మికుల సమ్మె పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడి, వేతనాలు పెంచి సమస్యలను పరిష్కరించా లని రాష్ట్ర జేఏసీ కన్వీనర్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసు డిమాండ్ చేశారు. పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. పదకొండవ పిఆర్సి లోని జీవో నెంబర్ 60 ప్రకారం సఫాయి కార్మికులకు నెలకు 15,600 కరోబార్ బిల్ కలెక్టర్ ట్రాక్టర్ డ్రైవర్లకు 19500 రూపాయలు ఇవ్వాలని పేర్కొని అమలు చేయకుండా జాప్యం చేయడాన్ని ఖండిస్తున్నా మన్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లా డుతూ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు పోస్ట్ ఆఫీస్‌లో కట్టాలని ముఖ్య మంత్రి కేసీఆర్‌ను కోరారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అడుగడుగునా కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు సూర్య శివాజీ అన్నారు. సమ్మె శిబిరంలో గ్రామపంచాయతీ జేఏసీ నాయకులు రాజన్న, లక్ష్మన్న, గంగామణి, లింగవ్వ, పోసాని పాల్గొన్నారు.

భీంగల్: వారం రోజులగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులను ప్రభుత్వం పిలిచి సమస్యల పరిష్కారానికి దారి చూపాలని ఐఎఫ్‌టీయు జిల్లా నాయకుడు అరవింద్ కోరారు. పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె గురువారం 8వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు మద్దతు ప్రకటించి మాట్లాడారు. గ్రామాలను పరిశు భ్రంగా ఉంచి ప్రజారోగ్యాలకు పాటు పడుతున్న వీరి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమ్మెలో నాగరాజు, బాలయ్య పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో...



భీంగల్‌లో

పర్మినెంట్ చేసేవరకు సమ్మె

- గ్రామపంచాయతీ కార్మిక సంఘం జేఏసీ జిల్లా చైర్మన్ వెంకట్ గౌడ్
- ఎనిమిది రోజుకు చేరిన జీపీ కార్మికుల సమ్మె
- వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

నవతెలంగాణ-రామారెడ్డి

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసే వరకు సమ్మె కొనసాగుతుందని కార్మిక సంఘం జిల్లా జేఏసీ చైర్మన్ వెంకట్‌గౌడ్ అన్నారు. జీపీ కార్మికుల సమ్మె 8వ రోజుకు చేరగా.. మండల కేంద్రంలో సమ్మె శిబిరాన్ని కార్మిక సంఘం జిల్లా జేఏసీ చైర్మన్ వెంకట్‌గౌడ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతిరం సందర్శించి సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ.. జిపి కార్మికులను పది గంటలు వెట్టిచాకిరి చేయిస్తూ, నామమాత్రపు వేతనాన్ని అందజేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు 19 వేతనం, కార్మికులు మృతిచెందితే కుటుంబానికి రూ 10 లక్షలు అందజేయాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెలో మండల నాయకులు శ్రీధర్, గంగరాజు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.





రామారెడ్డిలో మాట్లాడుతున్న వెంకట్‌గౌడ్.. దీక్షలో కార్మికులతో పాటు కూర్చున్న మోతీరాం నాయక్.. లింగంపేట్‌లోలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన

లేబర్‌కోడ్‌ను రద్దు చేయాలి

లింగంపేట్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని కోరారు. లింగంపేట్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు గురువారంతో 8 రోజులకు చేరింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పంచాయతీలో పనిచేస్తున్నటువంటి స్వీపర్లకు 15,600 జీతం ఇవ్వాలని అదేవిధంగా అదేవిధంగా వాటర్ పంప్ ఆపరేటర్లు ఎలక్ట్రిషన్ కారోబార్లకు బిల్ కలెక్టర్లకు రూ.19,500 వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి కారోబార్లను బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని అన్నారు. జరిగి మరణించిన గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వెంటనే 10 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు ప్రకాష్. బాలరాజు. గ్రామపంచాయతీ కార్మికులు ఆజాం. మునీర్. నర్సింలు. గంగమణి. సుశీల. శ్రీకాంత్ కుమార్ గ్రామపంచాయతీ కార్మికుల తదితరులు పాల్గొన్నారు.



జుక్కల్‌లో కండ్లకు గంతలు కట్టుకొని నినాదాలు చేస్తున్న కార్మికులు, నాయకులు

కండ్లకు నల్లరిబ్బన్‌తో జీపీ కార్మికుల నిరసన

జుక్కల్ : కళ్లకు నల్లరిబ్బన్ కట్టుకుని మండలం వ్యాప్తంగా జీపీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. తొమ్మిదవరోజుకు సమ్మె చేరుకోగా.. సీఐటీయూ నాయకులు సురేశ్‌గొండ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జీపీ కార్మికులు వీరయ్య, మారుతీ, సంజు, విఠగౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె

తాడ్వాయి : సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించబోమని గ్రామపంచాయతీ కార్మికులు తెలిపారు. మండల కేంద్రంలో వారి సమ్మె కొనసాగింది. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు శివానందం గౌడ్ నాయకులు శ్రీనివాస్, స్వామి గంగారం తదితరులు పాల్గొన్నారు.

రహదారి వెంట మొక్కలకే అధిక ప్రాధాన్యత



మొక్కలు నాటుతున్న హైవే అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

జాతీయ రహదారి మధ్యలో ఇరువైపులా మొక్కలు లేనిచోట తిరిగి మొక్కలను నాటించి దానిని సంరక్షించడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని హతంగ్ టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఎన్‌హెచ్ఎఐ కన్సల్టెంట్ రామారావు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని జాతీయ రహదారి-44 నాగపూర్ గేట్ బ్రిడ్జివద్ద డివైడర్లలో ఆజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా ప్లాంటేషన్ నిర్వహణ సందర్భంగా మొక్కలను టోల్ ప్లాజా మెయింటెనెన్స్ మేనేజర్ గౌరీ నాయుడు, టోల్ ప్లాజా మేనేజర్ చలపతిరావు, రూట్ ఆపరేషన్ మేనేజర్ నీరజ్ దేశ్ పాండే, సిఓఐసి వీరబాబు, సేఫ్టీ అధికారి కృష్ణకాంత్‌లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అజాధిక అమృత్ మహోత్సవంలో భాగంగా ప్లాంటేషన్ నిర్వహణకు అధిక ప్రధాన్యత ఇవ్వడం జరుగుతుందని పచ్చదనం విల్ల విరిసే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. మొక్కలు లేని చోట నాటిస్తూ సంరక్షిస్తున్నామని వారన్నారు. కార్యక్రమంలో టోల్ ప్లాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటెయ్యాలి

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- మోర్తాడ్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి వేముల

నవతెలంగాణ-మోర్తాడ్

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీకే ఓటేయాలని మంత్రి ప్రశాంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో 10 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రెండు కోట్ల 90 లక్షల రూపాయలతో మోర్తాడ్ నుండి వేల్పూర్ మండలం కుక్కునూరు గ్రామం వరకు వీటి రోడ్ నిర్మాణం పనులు, మోర్తాడ్ నుండి బషీరాబాద్ వరకు వీటి రోడ్ నిర్మాణానికి 6 కోట్ల 80 లక్షల రూపాయలు నిధులు మంజూరు కాక ఆ పనులకు మంత్రి ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో బాల్కొండ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో కొనసాగుతుందని, రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న ప్రతిపక్షాలు ఎందుకు అంటూ ప్రశ్నించడం సరికాదని రైతులను మోసం చేసిన పార్టీలు రైతు సంక్షేమం అంటూ తప్పుడు ప్రచారం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరణి, బిఆర్ఎస్ నాయకులు ప్రజాపతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎం కౌన్సిలర్లు విడుదల

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ ఎమ్మెల్యే షకీల్‌పై హత్యాయత్నం కేసులో జైల్లో ఉన్న ఎంఐఎం కౌన్సిలర్లు అల్తాఫ్, నవీద్ బెయిల్‌పై విడుదలయ్యారు. నగర డిప్యూటీ మేయర్ ఇద్రీష్ ఖాన్, ఎంఐఎం జిల్లా అధ్యక్షులు షకీల్ నాయకులతో కలిసి వారిని జైల్ వద్ద సత్కరించారు. గురువారం వారు మీడియాతో మాట్లాడారు. అభివృద్ధిపై ఎమ్మెల్యేను తప్పనిసరిగా ప్రశ్నిస్తామని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఆరు నెలల జైలు శిక్ష, జరిమానా

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

దొంగతనం కేసులో నిందితునికి ఆర్మూరు కోర్టు మెజిస్ట్రేట్ ఆరు నెలల సాధారణ జైలు శిక్షతోపాటు, రూ.500 జరిమానా విధించినట్లు కమ్మర్ పల్లి ఎస్ఐ రాజశేఖర్ గురువారం తెలిపారు. జనవరి-2023లో ఉప్లూర్ గ్రామంలో చిలుకూరి రమేష్‌కి చెందిన షాప్ లో నగదు దొంగతనం జరిగిందన్నారు. బాధితుడు రమేష్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన దర్యాప్తు పూర్తి చేసినట్లు తెలిపారు. దొంగతనం కేసులో పెర్కిట్‌కి చెందిన అల్లెపు అలియాస్ పల్లపు రాజేష్ అలియాస్ రాజేశంను నిందితునిగా గుర్తించి అరెస్టు చేసి ఆయన వద్ద నుండి నగదు రికవరీ చేశామన్నారు. నేరస్థునిపై ఆర్మూర్ కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేసినట్లు తెలిపారు. ఆర్మూరు కోర్టు మెజిస్ట్రేట్ వేముల దీప్తి సాక్ష్యాధారాలను పరిశీలించి ట్రయల్ నిర్వహించి నేరస్తుడు అయిన ౦అల్లేపు ఏ పల్లపు రాజేష్ ఏ రాజేశంకు౦-ఆరు నెలల సాధారణ జైలు శిక్ష తోపాటు రూ. 500 జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రభుత్వం తరపు న్యాయవాది ఏపీపీ పి.రాజేశ్వరి, కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ రాజశేఖర్ పర్యవేక్షణలో కోర్టు కానిస్టేబుల్ వి. రామారావు ఈ కేసులో నిందితునికి జైలు శిక్ష పడే విధంగా కోర్టుకు సాక్షాలను సమర్పించినట్లు తెలిపారు.

బోధన్ పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్లు



మాట్లాడుతున్న పద్మావతి

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ అభివృద్ధికి రూ.15కోట్ల 25లక్షల మంజూరు చేశారు. పట్టణంలోని రాకాసిపేట లోగల మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ పద్మావతి శరత్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణ మౌలిక కల్పనకు ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా రూ. 15 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు.